ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 34 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 34 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 52-L (OS)**

**Code No. : 52-L (OS)**

# ಶಿಕ್ಷಣ – III

# EDUCATION – III

# ವಿಷಯಾಧಾರಿತ ಬೋಧನಾ ಪದ್ಧತಿ – II

# ಗಣಿತ

# CONTENT BASED METHODOLOGY OF TEACHING – II

# MATHEMATICS

(తెలుగు భాషాంతర)

(Telugu Versions)

**(ಹಳೆ ಪಠ್ಯವಸ್ತು)**

**(Old Syllabus)**

ದಿನಾಂಕ : 08. 06. 2017 ]

Date : 08. 06. 2017 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100

Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 100

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

**భాగము - A**

I. ఈ కిందివాటిలో ఏవేని నాలుగు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు 3 పుటలకు మించరాదు. ప్రతి ప్రశ్నకు గల ఉపప్రశ్నలు (a) మరియు (b) లకు తప్పకుండా జవాబు రాయాలి. ప్రతి ప్రశ్నకు పది మార్కులు : 4 × 10 = 40

1. a) ప్రాథమిక స్థాయిలో గణితబోధనయొక్క ఆరు సూత్రాలను క్లుప్తంగా వివరించండి.

   b) ప్రాథమిక స్థాయిలో గణిత బోధనయొక్క ఏవేని నాలుగు సాధారణ లక్ష్యాలు తెల్పండి. 6 + 4

2. a) ప్రాథమిక పాఠశాల స్థాయిలో గణిత బోధన ద్వారా క్రమశిక్షణ మరియు సౌందర్యోపాసనా విలువలను ఎలా పెంపొందించవచ్చును ? వివరించండి.

   b) గణిత అభ్యసనలోగల నాలుగు విధాల నైపుణ్యాలను తెల్పండి. వాటిలో ఏదేని ఒక నైపుణ్యాన్ని ఉదాహరణలతో వివరించండి. 6 + 4

3. a) 'ఒక ఉత్తమ పాఠ్యప్రణాళిక గణిత బోధకుని బోధనా సామర్థ్యాన్ని పెంచును' ఈ నిర్వచనాన్ని సమర్థించుటకు ఆరు కారణాలను తెల్పండి.

   b) ప్రాథమిక దశలో వార్షిక కార్యప్రణాళిక అనుష్టానంలో గల ప్రయోజనాలను ఏవేని నాలుగింటిని రాయండి. 6 + 4

4. a) 'అనుగమనము పరిశోధన అయితే నిగమోపమానము అన్వయం.' ఈ నిర్వచనాన్ని సరైన ఉదాహరణలతో సమర్థించండి.

   b) ప్రాథమిక స్థాయి విద్యార్థులకు, గణిత విషయానికి సంబంధించి ఇవ్వదగు ఏవేని నాలుగు ప్రాజెక్ట్ పనులను తెల్పండి. 6 + 4

5. a) 'విషయాంశం' అనగానేమి ? ప్రాథమిక స్థాయికి గణిత విషయాంశాలను ఎంపికచేసుకోవడంలోగల ఐదు సూత్రాలను క్లుప్తంగా వివరించండి.

   b) గణిత విషయాంశంలో విమర్శాత్మక మరియు మనోవైజ్ఞానిక కూర్పుల నడుమ ఏవేని నాలుగు తేడాలను రాయండి. 6 + 4

6. a) గణిత బోధనకై పరిణామకారియగు దృక్-శ్రవణ పరికరాల తయారీలో పరిగణించాల్సిన ఏవేని 12 ముఖ్యమైన లక్షణాలను రాయండి.

   b) గణిత బోధనలో నల్లబల్లయొక్క నాలుగు ప్రయోజనాలను తెల్పండి. 6 + 4

7. a) ప్రాథమిక స్థాయిలో ఒక ఉత్తమ ప్రశ్నపత్రం తయారీలో అనుసరించాల్సిన సోపానాలను క్లుప్తంగా వివరించండి.

   b) ప్రాథమిక స్థాయిలో వ్యాసరూప పరీక్షయొక్క ఏవేని నాలుగు ప్రయోజనాలను తెల్పండి. 6 + 4

## భాగము - B

II. ఈ కిందివాటిలో ఏవైనా ఏడు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు ఒక పుటకన్నా మించరాదు. ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు : $7 \times 5 = 35$

8. పిల్లల్ని గణిత అభ్యసనంవైపుకు ప్రేరేపించుటకు మీరు చేపట్టెడి ఏవేని ఐదు తంత్రాలను రాయండి.

9. 'బీజీయ సమాసములు' అను బోధనాంశానికి తగినట్లుగా 'జ్ఞానం' వలయానికి రెండు, 'అవగాహన' వలయానికి మూడు ప్రవర్తనా లక్ష్యాలను రాయండి.

10. ప్రాథమిక స్థాయిలో గణిత బోధనలో సంపన్మూల ఘటకాన్ని ( Resource unit ) ఏర్పాటు చేయునపుడు పరిగణించాల్సిన రూపురేఖలను / లక్షణాలను తెల్పండి.

11. అనుసంధానాత్మక ( Heuristic ) విధానం అనగానేమి ? ఈ విధానపు దశలను ఉపయోగించుకుని 'దీర్ఘచతురస్రంయొక్క లక్షణాలు' అనుభావనను విద్యార్థులలో ఎలా పెంపొందించగలరు.

12. 'క్రమానుగత బోధన' అనగానేమి ? ఈ విధానంయొక్క నాలుగు ఉపయోగాలను రాయండి.

13. ప్రాథమిక స్థాయి విద్యార్థులలో గణిత అభ్యసనలో ఎదురుగు అభ్యసనా చిక్కులకు గల ఏవేని ఐదు కారణాలను తెల్పండి.

14. గణిత అభ్యసనలో అభ్యాసపుస్తకంయొక్క ఏవేని ఐదు ప్రయోజనాలను రాయండి.

15. ప్రాథమిక స్థాయిలో గణిత అభ్యసనకు క్షేత్రపర్యటనలను ఏవిధంగా ఏర్పాటుచేయగలరు ? అలాగే గణిత విషయంలో క్షేత్ర పర్యటన చేయుటకు వీలుగాగల ఏవేని రెండు గణిత భావనలను ( Concepts ) సూచించండి.

16. గణిత బోధనలో మెరుగుపరచబడ్డ గణిత పరికరాల ఏవేని ఐదు సూత్రాలను క్లుప్తంగా వివరించండి.

17. గణిత మూల్యాంకనంలో ప్రామాణిక పరీక్షలయొక్క ఏవేని ఐదు లక్షణాలను పట్టీచేయండి.

## భాగము - C

III. ఈ కిందివాటిలో ఏవేనా ఐదు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు ½ పుటకు మించరాదు. ప్రతి ప్రశ్నకు మూడు మార్కులు : $5 \times 3 = 15$

18. గణితము మరియు జీవశాస్త్రల మధ్యగల సంబంధాన్ని తెల్పుటకు ఏవేని మూడు ఉదాహరణలు తెల్పండి.

19. ప్రాథమిక స్థాయి గణిత అభ్యసనలో మీకిష్టమెన ఏదేని ఒక విషయాంశాన్ని తీసుకుని, దానికి మూడు అభ్యసనా సామర్థ్యాలను పట్టీచేయండి.

20. ప్రాథమిక స్థాయిలో గణిత అభ్యసనంలో అతి ప్రతిభావంతులెన విద్యార్థులకు మీరు చేపట్టెడి ఏవేని మూడు విద్యా కార్యక్రమాలను సూచించండి.

21. ప్రాథమిక స్థాయిలో గణిత సంఘం ద్వారా నిర్వహించదగు ఏవేని ఆరు కృత్యాలను సూచించండి.

22. గణితంలో దైనందిన జీవితానికిగల సంబంధాన్ని చూపుటకు ఏవేని మూడు ఉదాహరణలను తెల్పండి.

23. 'రేడియో చాలా వ్యాప్తిగల బోధనా సాధనం' వివరించండి.

24. ప్రాథమిక స్థాయిలో పరిహార బోధనయొక్క ఏవేని మూడు ప్రయోజనాలను రాయండి.

## భాగము - D

IV. ఈ కింది ప్రశ్నలన్నింటిని ఒకటి రెండు వాక్యాలతో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు ఒక్క మార్కు : $10 \times 1 = 10$

25. $\frac{3}{4}$ భిన్నమును చిత్రంద్వారా చూపండి.

26. గణితంలో ఉపాధ్యాయుడు కనీస అభ్యసనా స్థాయిలపై అవగాహన గల్గియుండుటవల్ల గల ఏవేని రెండు ప్రయోజనాలను తెల్పండి.

27. ప్రాథమిక స్థాయిలో గణిత అభ్యసనంలో విద్యార్థి మెచ్చుకునే ఏవేని రెండు అంశాలను తెల్పండి.

28. విద్యార్థులలో 'క్రమ భిన్నము' అనుభావనను నేర్చుకోడానికి మీరు నిర్మించెడి ఒక సరైన ప్రేరణా కృత్యాన్ని సూచించండి.

29. క్రీడా పద్ధతియొక్క పితామహుడెవరు ?

30. ప్రాథమికస్థాయి రేఖాగణితంలో ఉపయోగించెడి ఏవేని రెండు సూత్రాలను రాయండి.

31. గణితంలో సారసంగ్రహ ( Synopsis ) పుస్తకంయొక్క ఉపయోగమేమి ?

32. గణిత అభ్యసనంలో దూరదర్శినియొక్క ఏవేని రెండు అననుకూలాలను రాయండి.

33. నైదానిక పరీక్ష అనగానేమి ?

34. మీకిష్టమైన ఏదేని ఒక పాఠానికి 'సంబంధం కల్పించండి' అను ప్రశ్నా విధానంతో రెండు ప్రశ్నలను రాయండి.